జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 3 జనవరి 2026
www.prajajyothinews.com

## నూతన సంవత్సర వేడుకల్లో కూచిపూడి నృత్యాల సందడి..

- ఆధ్యాత్మిక ఆనందంతో అలరించిన చిన్నారులు..




వివరాలు 5లో..



## సంక్రాంతికి ఊరెళ్తున్నారా..

# జర భద్రం!

- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు
- అనుమానితుల కదలికలపై సమాచారం అందించాలి
- కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం

శేరిలింగంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ సంక్రాంతి పండుగ సందరరేగా చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి ముత్యం రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ క్రైమ్స్ ప్రజలకు పలు సూచనలు చేశారు.
సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..

4లో..



## సైబరాబాద్ పోలీసుల హెచ్చరిక మాంజా అమ్మిన కొన్న కఠిన చర్యలు

శేరిలింగంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి): నైలాన్ చైనీస్ మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మృత్యువకు కారణం అవుతోంది. ఇది శోఛనీయం. మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్,చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవలి కాలం లో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చిక్కి తీవ్ర గాయాలపాలైన ఘటనలు కలకలం రేపాయి. బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్ మెంట్లు,

7లో..

## ఏఆర్ క్యూ స్కూల్ కు ఏడు ప్రపంచ రికార్డులలో చోటు




- వెల్లడించిన ప్రపంచ రికార్డుల జాతీయ సమన్వయ కర్త లయన్ కె.వి. రమణారావు
- విద్యార్థుల ప్రతిభను కొనియాడిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

3లో..

## ఏఎస్ రావు నగర్ లో ట్రాఫిక్ నిబంధనలు బేఖాతర్...

7లో..



# డబిల్ గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

## -సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు
## - సర్పంచ్ గా గెలిచిన వెంటనే వాటర్ సమస్యను పరిష్కారం చేసిన
## - డబిల్ గూడ గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య



**మహేశ్వరం, జనవరి 02, (ప్రజా జ్యోతి)** డబిల్ గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని డబిల్ గూడ గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య అన్నారు. ఈ సందరరేగా డబిల్ గూడ గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య మాట్లాడుతూ నేను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు భాగంగా వాటర్ సమస్య తీరుస్తానని చెప్పాను ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ గా గెలిచిన వెంటనే గ్రామంలో వాటర్ సమస్య కోసం బోరు వేసి నీటి సమస్య కోసం పరిష్కారం చేయడం జరిగిందని అదేవిధంగా త్రాగునీటి కోసం వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటుచేసి సోమవారం నాడు ప్రారంభిస్తానని సర్పంచ్ తెలిపారు. అదే విధంగా డబిల్ గూడ గ్రామం నుండి మాన్ సాన్ పల్లి మెయిన్ రోడ్డు వరకు రోడ్డు కూడా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని సర్పంచ్ తెలిపారు. ప్రజలు నాకు అవకాశం ఇచ్చి గెలిపించినందుకు వారికి పేరు పేరునా పాదాభివందనం తెలుపుకుంటూ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న ప్రజలు నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కారం చేస్తానని సర్పంచ్ తెలిపారు. డబిల్ గూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని సర్పంచ్ యాదమ్మ యాదయ్య అన్నారు. గ్రామ ప్రజల, పెద్దల, యువకుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని సర్పంచ్ అన్నారు. నేను చేసే అభివృద్ధికి ప్రజలు గ్రామ పెద్దలు సహకరించాలని సర్పంచ్ కోరారు.

# మేడ్చల్ నుండి ఉదయగిరికి బస్సు సేవలు ప్రారంభించాలి

## - డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేత

**మేడ్చల్, జనవరి 2 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ బస్సు డిపో నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లాలోని ఉదయగిరికి నిలిపివేసిన బస్సు సేవలను తిరిగి ప్రారంభించాలని కోరుతూ మేడ్చల్ బస్సు డిపో మేనేజర్ పరిమళకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. పలువురు మేడ్చల్ పట్టణంలో నివాసం ఉండే ఉదయగిరి ప్రాంత వాసులు డిపో మేనేజర్ ను కలిసి నెల్లూరు జిల్లాలోని ఉదయగిరికి తిరిగి బస్సు సేవలను ప్రారంభించాలని అందజేసిన వినతి పత్రంలో కోరారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. గతంలో మేడ్చల్ డిపో నుండి ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లాలోని ఉదయగిరికి బస్సు సేవలు ఉండేవని, గత సంవత్సరం నుండి సేవలను నిలిపివేయడంతో మేడ్చల్ బస్సు డిపో నుండి ఉదయగిరికి వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కావున తమ వినతిని పరిశీలించి ఆర్టీసీ అధికారులు తిరిగి సేవలను ప్రారంభించాలని కోరారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కార్యక్రమంలో



తిరుపతి రెడ్డి, భార్గవ్ నాయుడు, కృష్ణ?, మాధవరెడ్డి, బాలకృష్ణ?, కేశవ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీసుల హెచ్చరిక మాంజా అమ్మిన కొన్న కఠిన చర్యలు

## - మాంజా పంజా తస్మాత్ జాగ్రత్







**శేరిలింగంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి):** నైలాన్ చైనీస్ మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మృత్యువకు కారణం అవుతోంది. ఇది శోచనీయం. మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్,చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవలి కాలం లో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చిక్కి తీవ్ర గాయాలపాలైన ఘటనలు కలకలం రేపాయి. బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్ మెంట్లు, మేడలపై నుంచి గాలిపటాలు ఎగురవేయడం కారణంగా మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటం కారణం గా ప్రమాదాలకు దారి తీస్తోంది. చైనీస్ మాంజా నైలాన్,సింథటిక్ ఫైబర్‌తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహచూర ం పూత ఉండటంతో అత్యంత పదునుగా,ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒక్కసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంది. మూగజీవాలకూ ముప్పే..మానవులకే కాదు,పక్షులు, ఇతర మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. పిచ్చుకలు,కాకులు,గద్దలు, రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మృతి చెందుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. వీధి కుక్కలు, పశువుల కాళ్లకు దారాలు చుట్టుకుని గాయాలవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా మాంజా అమ్మినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సైరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సైబరాబాద్ లో ఈ సంవత్సరం చైనీస్ మాంజా విక్రయదారులపై 53 కేసులు నమోదయ్యాయి.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేడికొండ కుమార్



**కూకట్ పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి) :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర సచి వాలయంలో మేడికొండ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేడికొండ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏలాంటి పరిస్థితుల్లో ఉన్న పార్టీని విడలేదని, పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు కృషి చేస్తూ, కార్యకర్తలందరినీ ఏకతాటిపై తీసుకోని వచ్చి పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళు న్నామని అన్నారు.

# ఘనంగా చిగిరింత నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు



**బాలాపూర్ జనవరి 02 (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా నాదర్ గుల్ డివిజన్ పరిధిలోగల మాతృదేవోభవ అనాధాశ్రమంలో మీర్పేట్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సరికొండ బాలకృష్ణ? గౌడ్ ఆధ్వర్యంలో 150 మంది అభాగ్యులకి అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సర సందరరేగా ప్రతి ఒక్కరి జీవితం ఆనందకరంగా ఉండాలని అభాగ్యులకు అన్నదాన వితరణ భాగ్యాన్ని కలిగించిన చిగిరింత నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ?, బొల్లపల్లి కుమార్, సూర?గంటి విజయ్, పెద్దబావి బాబు, రవి గౌడ్, ఓర్సు స్వామి, గిరి ముదిరాజ్, రవి కుమార్, ఆకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఈ ఎస్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ 2026 ఆవిష్కరణ



**బోయిన్ పల్లి, జనవరి 2 (ప్రజా జ్యోతి) :** మిలటరీ ఇంజనీరింగ్ సర్వీస్ ఉద్యోగుల ఐక్యత, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎం ఈ ఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు డాక్టర్ సంజీవ్ రెడ్డి నివాసంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందరరేగా యూనియన్ జనరల్ సెక్రటరీ పి. పర్శురాం మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగుల ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు .కార్యక్రమంలో యూనియన్ కార్యవర్గ సభ్యులు, కార్యాలయ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2026 నూతన సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలి

## - కందుకూరు గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన
## - కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు



**మహేశ్వరం, జనవరి 01,(ప్రజా జ్యోతి)** 2026 నూతన సంవత్సరం గ్రామ ప్రజలందరికీ మంచి జరగా ఓలని కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు అన్నారు. ఈ సందరరేగా సర్పంచ్ సరికొండ పాండు మాట్లాడ ుతూ కందుకూరు గ్రామ ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికీ అనుకున్న పనులు జరగాలని అంతా మంచి జరగాలని గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని సర్పంచ్ పండు కోరారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త అవకా శాలు, సుఖసంతోషాలు నింపాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించా రు. కందుకూరు గ్రామంలో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తూ, రైతులు, కార్మికులు, మహిళలు, యువతకు మేలు చేకూరే విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు 2026లో మరింత ఫలప్రదంగా కొనసాగాలని అన్నారు. ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామాభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కందుకూరు గ్రామాన్ని తీర్చిది ద్దం దుకు ప్రజల సహకారం, ఆశీస్సులు ఎల్లప్పుడూ కావాలని కోరారు. 2026 నూతన సం వత్సరం కందుకూరు ప్రజలందరికీ శాంతి, ప్రగతి, సమృద్ధి తీసుకురావాలని ఆకాం క్షిస్తూ కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ బీఆర్ఎస్ నాయకులు





**రాజేంద్రనగర్, జనవరి 02 (ప్రజా జ్యోతి)** నూతన సంవత్సరం సందరరేగా శు క్రవారం రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కార్తీక్ రెడ్డిని శంషాబాద్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి గారు మాట్లాడుతూ, నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగేలా ఉండాలని ఆకాంక్షించారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యతతో కలిసి పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ పట్టణ జిహెచ్ఎంసి డివిజన్లు మరియు మండలానికి చెందిన నాయకులు కొనమొల్ల శ్రీనివాస్ , ?దిద్యాల శ్రీనివాస్,శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు ?మోహనరావు,గౌస్ పాషా,పరందాములు ,రాచమల్ల జయసింహ,పవిత్ర సాగర్, యాదగిరి ,రమేష్ ,రమేష్ రాథోడ్, వీరాచారి , ?కృష?, యాదగిరి, రమేష్, శ్రీనివాస్, కాసుల బాలరాజు, సుధాకర్, మహేష్ కుమార్, శ్రీశైలం గారు, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రగూడ గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తా

## -ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తా
## -సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన
## -రామచంద్రగూడ గ్రామ సర్పంచ్ దేవి తౌవుర్య నాయక్





**మహేశ్వరం, జనవరి 02,(ప్రజా జ్యోతి)** రామచంద్రగూడ గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని రామచంద్రగూడ గ్రామ సర్పంచ్ దేవి తౌవుర్య నాయక్ అన్నారు. మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని రామచంద్రగూడ గ్రామ సర్పంచ్ దేవి తవుర్య నాయక్ అన్నారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ నేను సర్పంచ్ గా గెలిచిన వెంటనే డ్రైనేజ్ పనులు ప్రారంభించారు సర్పంచ్ తనయుడైన దేవేందర్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజ్ సమస్య లేకుండా చేస్తానని అలాగే రోడ్లు వీధిలైట్లు సీసీ కెమెరాలు వృద్ధులకు పింఛన్ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇంట్లో ఇలాంటి సమస్యలు వెంబడి పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు మా అమ్మ పైన నమ్మకం విశ్వాసంతో ఓటు వేసి గెలిపించినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజ్, వాటర్, విద్యుత్, స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు అనేక సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్ అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తూ ఒక్కొక్క సమస్యలను తీరుస్తూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేయడమే లక్ష్యం అని రామచంద్రగూడ గ్రామ పంచాయితీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ఎల్లవేళలా . గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కారం చేస్తానని గ్రామ ఉప సర్పంచ్ ఆంగోత్ భాస్కర్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు. అంగూర్ కమ్లి సేవ్య నాయక్. ఆంగోత్ సబిత రఘు నాయక్. కాట్రవత్ రమేష్ నాయక్. కాట్రావత్ సుజాత భాస్కర్ నాయక్. రత్లవత్ వాలి గోపాల్ నాయక్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్ క్యూ స్కూల్ కు ఏడు ప్రపంచ రికార్డులలో చోటు




## -వెల్లడించిన ప్రపంచ రికార్డుల జాతీయ సమన్వయ కర్త లయన్ కె.వి. రమణారావు
## -విద్యార్థుల ప్రతిభను కొనియాడిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**హైదరాబాద్, జనవరి 02 (ప్రజా జ్యోతి) :** ఏఆర్ క్యూ వ్యాలీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ అమోఘమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కొనియాడారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన అదుతేాలు అందర్నీ ఆశ్చర్యపరిచాయి. వారి ప్రతిభను ఏడు ప్రపంచ రికార్డులలో నమోదు చేసినట్లుగా జాతీయ కో–ఆర్డినేటర్ లయన్ కె.వి.రమణారావు అతిథుల సమక్షంలో ప్రకటించిన ప్రపంచ రికార్డుల పేర్లు వరుసగా యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, భారత్ వరల్డ్ రికార్డ్స్, జీనియస్ గ్లోబల్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఇండియా ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్, జీనియస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్, అమేజింగ్ కిడ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ తదితర రికార్డులలో నమోదైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూతమ అదుతే నైపుణ్యంతో 7 ప్రపంచ రికార్డులు సాధించి ప్రపంచ పుటలలోకి చేరిన ఏఆర్ క్యూ వ్యాలీ స్కూల్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. సుమారు 45 మంది విద్యార్థులు బ్లైండ్ ఫోల్డ్ ద్వారా ప్రదర్శించిన సిక్స్త్ సెన్స్ అదుతేాలు అందరిని అబ్బుర పరిచాయని ప్రశంసించారు. తనకు తెలిసి ఆంధ్ర ప్రదేశ్ లోనే ఈ స్కూలు విద్యార్థులు మాత్రమే ఈ ఘనత సాధించారని అన్నారు. విద్యార్థులను ఇంత అదుతేంగా తీర్చిదిద్దిన స్కూలు చైర్పర్సన్ డాక్టర్ మజ్జి సాయి లక్ష్మికి అభినందనలు తెలియజేశారు. బిజెపి ఎమ్మెల్యే విష?కుమార్ రాజు, సూపరిండెంట్ అఫ్ పోలీస్ వి.విద్యాసాగర్ నాయుడు, ప్రముఖ నటుడు ప్రసన్నకుమార్ తదితరులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రావడం, పిల్లలు చేసే అదుతేాల చూడటం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. కళ్లకు గంతలు కట్టుకొని అక్షరాలను, బొమ్మలను, రంగులను గుర్తించడం అనేది సామాన్య విషయం కాదన్నారు. నిజంగా విద్యార్థులు రికార్డులకు అర్హులని కొనియాడారు. ఏఆర్ క్యూ వ్యాలీ స్కూల్ చైర్ పర్సన్ డాక్టర్ మజ్జి సాయి లక్ష్మి మాట్లాడుతూ సాధన ద్వారా ఏదైనా సాధించవచ్చని తమ విద్యార్థులు నిరూపించారని కొనియాడారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే ఈ కార్యక్రమం ఒక ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ఒక శక్తి ఉంటుందని దానిని సరైన విధంగా సద్వినియోగం చేసుకుంటే మానసికంగా, శారీరకంగా ఉన్నతంగా ఎదగడంతోపాటు జీవితంలో పరిపూర?త సాధించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యార్థులు 7 ప్రపంచ రికార్డులు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి తమ పిల్లలకు ఆశీస్సులు అందజేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ రికార్డ్స్ ఆర్గనైజేషన్స్ జాతీయ కో–ఆర్డినేటర్ లయన్ కె.వి.రమణారావు, ప్రముఖ నిర్మాత బుగత నర్సింగరావు, ప్రముఖ సినీ నటులు

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం!

## -అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు
## -అనుమానితుల కదలికలపై సమాచారం అందించాలి
## -కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం





**శేరిలింగంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ సంక్రాంతి పండుగ సందర్భంగా చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి ముత్యం రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ క్రైమ్స్ ప్రజలకు పలు సూచనలు చేశారు.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..**

సైబరాబాద్ కమీషనరేట్లో పోలీసులు ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్లకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పడం మంచిది. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్ర వాహనాలు, కార్లను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, దినపత్రికలను %ం% పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, వాటిని గమనించి మీరు ఇంట్లో లేరనే విషయాన్ని దొంగలు గమనిస్తారనే విషయాన్ని గుర్తుంచుకోండి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకపోవడం మంచిది. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం, లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్‌లైన్లో ఎప్పటికప్పుడు చూసుకొంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్లే దారులు మరియు ఇంటిలోపల సీసీ కెమెరాలు అమర్చుకొని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో అమర్చాలి. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు ఆన్లైన్/మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది. ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది. సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర ఉంచుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టుపక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి. సోషల్ మీడియాలో మీరు బయటికి వెళ్లే వివరాలు ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలి.

# నిహీరా రియల్ టర్స్ న్యూ ఇయర్ డైరీ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

### -మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మిరియాల రాఘవరావు, మిరియాల ప్రీతం



**శేరిలింగంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా నిహీరా రియల్టర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన న్యూ ఇయర్ డైరీని ఘనంగా ఆవిష్కరించారు. మినిస్టర్స్ క్వార్టర్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మిరియాల రాఘవ రావు, మిరియాల ప్రీతం పాల్గొని మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో విష్ణు మూర్తి, వెంకట్ రావు,రామ ఆంజనేయులు,త్రిలోచన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# 2026 నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలి

### -రావిరాల గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన
### -మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు



**మహేశ్వరం, జనవరి 02,(ప్రజా జ్యోతి)** 2026 నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు కోరారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు రావిరాల గ్రామ ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికీ అనుకున్న పనులు జరగాలని అంతా మంచి జరగాలని గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని నర్సింహా రావు కోరారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త అవకా శాలు, సుఖసంతోషాలు నింపాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించా రు. గ్రామంలో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తూ, రైతులు, కార్మికులు, మహిళలు, యువతకు మేలు చేకూరే విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు 2026లో మరింత ఫలప్రదంగా కొనసాగాలని అన్నారు. ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామాభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. మరో సారి రాష్ట్ర, గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# శంషాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఉపాధి ఉద్యోగ అంశాలపై సర్వే

## శంషాబాద్ కూరగాయల మార్కెట్ , రైల్వే స్టేషన్ సందర్శన
## ఈ డిగ్రీ కళాశాల మాకు ఎంతో నేర్పుతుంది కళాశాల విద్యార్థిని విద్యార్థులు



**రాజేంద్రనగర్, జనవరి 02 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం వ్యవసాయ రంగంపై వ్యవసాయ రంగ ఉత్పత్తులపై, వాటి అమ్మకాలపై సర్వే చేశారని అలాగే రైల్వే స్టేషన్ ను సందర్శించారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సామ రవీందర్ రెడ్డి తెలిపారు. రోజురోజుకు వ్యవసాయ రంగంపై నష్టాలు వస్తున్న తరుణంలో వ్యవసాయం వైపు యువత మొగ్గు చూపడం లేదు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని యువతను వ్యవసాయంగా వైపు ఆలోచింపజేసే విధానంలో భాగంగా శుక్రవారం శంషాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఏ సెకండియర్ ,ఫైనల్ ఇయర్, ఫస్ట్ ఇయర్ విద్యార్థినీ విద్యార్థులు శంషాబాద్ లోని కూరగాయల మార్కెట్లను సందర్శించి అక్కడ ధరలను, అమ్మకాల్లో ఉన్నటువంటి వ్యవహారాలను రోజువారి ఆదాయాలు, హోల్సేల్ కూరగాయల వ్యాపారంలో ఉండేటువంటి ఆదాయ లాభనష్టాలు, ఆకు కూరలు అమ్మడంలో వచ్చే ఇబ్బందులు అన్నీ కూడా ఆయా కూరగాయలమ్మేటువంటి వ్యక్తులను కలిసి దగ్గరుండి వారి ద్వారా సమాచారం సేకరించారు. అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సర్వేల ద్వారా విద్యార్థులు వ్యవసాయ రంగంపై ఇష్టం ఏర్పరచుకుంటారని,వ్యవసాయ ఉత్పత్తుల ప్రాముఖ్యం తెలుసుకొని ఆహార కొరతకు దాని కారణాలు కూడా తెలుసుకుంటారని, వ్యవసాయ రంగం యొక్క ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకుంటారని, రైల్వే స్టేషన్లో సాంకేతికతను చూసిన తర్వాత రైల్వేలో పనిచేయాలని కోరిక కూడా విద్యార్థుల్లో బలపడి ఆ దిశగా ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తారని తెలిపారు. శంషాబాద్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ విద్యార్థులకు డిగ్రీ కళాశాల నుంచే అన్ని రంగాలపై అవగాహన కల్పిస్తే వారు డిగ్రీ అయిపోయిన తర్వాత నచ్చిన రంగంలో స్థిరపడేందుకు అవకాశం ఉంటుందని అధ్యాపకున్ని బీ.ఏ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఏ విద్యార్థులు సర్వజిత్, ,చంద్రిక, దేవి,జయశ్రీ ,వేణు,ఐశ్వర్య,శ్రావణి, శ్రీధర్, భవాని తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నరేందర్ పుట్టిన రోజు వేడుకలు



**మోమిన్ పేట్ జనవరి 2 (ప్రజాజ్యోతి)** ఈరోజు మోమిన్ పేట్ మండల పరిధిలోని దుర్గంచెరువు గ్రామంలో బి.ఆర్.ఎస్.పార్టీ సెక్రటరీ మోత్కుపల్లి నరేందర్ పుట్టిన రోజు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి స్నేహితులు మాట్లాడుతూ అందరితో మమేకమై స్నేహానికి పెద్దపీట వేస్తాడని కొనియాడారు అలాగే మంచిపనుల్లో ముందుంటారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో దుర్గం చెర్వు సర్పంచ్ లావణ్య మోహన్ గారు మోమిన్ పేట్ మండలం బి.ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సాయమొల్ల సహేందర్ ప్రభు జనార్దన్ రమేష్ ప్రవీణ్ ప్రశాంత్ టి వెంకట్ ఎం వెంకట్ కే శంకర్ ఎం మహేందర్ ఉదయ్ కుమార్ అంబేద్కర్ యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బర్ధన్ ఆశయాల సాధన కోసం పోరాడుదాం

## - సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్




**కుత్బుల్లాపూర్ జనవరి 2(ప్రజా జ్యోతి)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏ బి బర్ధన్ 10 వ వర్ధంతి సందర్భంగా నేడు షాపూర్ నగర్ కార్యాలయంలో బర్ధన్ చిత్ర పటానికి పూలదండాలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బర్ధన్ 16 యేండ్ల వయసులోనే విద్యార్థి సంకక్య లో చేరి స్వతంత్ర పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపిన పోరాటం యోధుడని మహారాష్ట్రలో శాసనసభ్యులు గా గెలిచి అనేక సమస్యలను పరిష్కరించారాని అన్నారు. యుపిఏ ప్రభుత్వ హయాంలో మంత్రి వర్గం తీసుకోకుండా ప్రజల కు ఉపయోగ పడే విధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం,సమాచార హక్కు విద్య హక్కు లాంటి చట్టాలను తీసుకోరవడం లో ప్రముఖ పాత్ర వహించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండలం సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,షాపూర్ నగర్ నాయకులు సుంకిరెడ్డి,రమేష్,గురప్ప,యాగంటి,అంజయ్య,సోమిరెడ్డి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## వ్యకాసం జిల్లా అధ్యక్షులు అంజయ్య

## వ్యకాసం, ఫీల్డ్ అసిస్టెంట్ల మండల కమిటీల వినతి



**యాచారం, జనవరి 02 (ప్రజాజ్యోతి):** ఫీల్డ్ అసిస్టెంట్ల ఆరు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండ్ శైలజకు వ్యవసాయ కార్మిక సంఘం, ఫీల్డ్ అసిస్టెంట్ల మండల కమిటీల ఆధ్వర్యంలో వినతి అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఐజయ్య మాట్లాడారు. ఉపాధి హామిని నిర్వీర్యం చేసేందుకే 6 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. చాలీచాలని జీతాలతో దుర్భరమైన పరిస్థితుల్లో వేతనాలు రాకపోవడంతో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని మండలాల వారికి జీతాలు ఇచ్చి కేవలం యాచారం, కందుకూరు మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు రాకపోవడం దుర్మార్గమన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వినతి అందజేసిన వారిలో పలువురు నాయకులు ఉన్నారు.

# ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వర్య విశ్వవిద్యాలయం

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ జనవరి 2(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం షాపూర్ నగర్ శాఖ సభ్యులు జ్యోతి సిస్టర్, మంజు, మాధవి, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయాన్ని సర్కిల్ కార్యాలయం గా చేయాలి

- శంషాబాద్ జోనల్ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన
- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య
- మాజీ కౌన్సిలర్ సప్పిడి లావణ్య
- అధ్యక్షులు యూత్ అధ్యక్షులు సామెల్ రాజు



**మహేశ్వరం, జనవరి 02, (ప్రజా జ్యోతి)** తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయాన్ని సర్కిల్ ఆఫీస్ గా చేయాలని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య,మాజీ కౌన్సిలర్ సప్పిడి లావణ్యఅధ్యక్షులు యూత్ అధ్యక్షులు సామెల్ రాజు కోరారు. శంషాబాద్ జోనల్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసి తుక్కుగూడ మున్సిపల్ ఆఫీస్ ని సర్కిల్ ఆఫీస్ గా చేయాలని ఈ ప్రాంతంలో ఉన్న సామాన్య ప్రజలకు ఏ పని కోసం వచ్చిన అందుబాటులో అధికారులు ఉండేటట్టు తుక్కుగూడ మున్సిపల్ ఆఫీస్ ని సర్కిల్ ఆఫీస్ గా చేయాలని కమిషనర్ ని కోరడం జరిగింది. కమిషనర్ తో బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు అధ్యక్షులు యూత్ అధ్యక్షులు అందరూ కలిసి మాట్లాడుతూ తుక్కుగూడ ప్రాంతంలో సుమారు 50 వేల నుండి 70 వేల మంది వరకు నివసిస్తున్నారు. ప్రతి పని కోసం శంషాబాద్ కమిషనర్ ఆఫీస్ కి సామాన్య ప్రజలు రావాలంటే ఇబ్బందులు పడతారని మున్సిపల్ ఆఫీస్ ని సర్కిల్ ఆఫీస్ గా చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిల్లల లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ రవి నాయక్, మాజీ కౌన్సిలర్ సప్పిడి లావణ్య, మాజీ వైస్ చైర్మన్ ఉప్పెనంత శ్రీనివాస్, రాజు, యూత్ ప్రెసిడెంట్ సామెల్ రాజు, బిఆర్ఎస్ పార్టీ యంగ్ లీడర్ వెంకటరాజ్ రెడ్డి, కలిసి కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

# నూతన సంవత్సర వేడుకల్లో కూచిపూడి నృత్యాల సందడి..

## - ఆధ్యాత్మిక ఆనందంతో అలరించిన చిన్నారులు..



**కాప్రా, జనవరి 2 (ప్రజాజ్యోతి)** వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాయి. సంప్రదాయ కళా రూపమైన కూచిపూడి నృత్యాల ద్వారా స్వామివారి లీలలు, పురాణ ఇతిహాస ఘట్టాలను ఆవిష్కరిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. నక్షత్ర నాట్య నిలయం ఆధ్వర్యంలో, అంకం శిరీష నేతృత్వంలో ఈ నృత్య కార్యక్రమం భక్తి రసంతో ఘనంగా జరిగింది. కళాకారులు తమ నైపుణ్యం, హావభావాలు, భావ ప్రకటనలతో స్వామివారి మహిమను చాటుతూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆలయ ప్రాంగణమంతా భక్తిమయ వాతావరణంతో ఉత్సవ శోభను సంతరించుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమా ప్రకాష్ రావు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ పీఏ, ఓఎస్డీ పరమేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి నృత్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాకారుల ప్రదర్శనలను తిలకించి, సంప్రదాయ నృత్య కళను ఆదరిస్తూ కళాకారులను అభినందించారు. ఈ సందర్భంగా బ్రాహ్మంజలి, పూర్వారాగం, మూషిక వాహనం, మహాభారత ఘట్టాలు, అన్నమాచార్య కీర్తనలు, దేవీ స్తుతి సరస్వతి, పిబారే రామరసం, అంబ శాంభవి వంటి నృత్యాంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తాళలయ సమన్వయంతో కూడిన నృత్య కదలికలు, కళాకారుల భావప్రకటన ప్రేక్షకులను ఆధ్యాత్మిక లోకం లోకి తీసు కెళ్లాయి. పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై నూతన సంవత్సరాన్ని భక్తి పరవశంలో జరుపుకున్నారు. సంప్రదాయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచిన ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనలు నూతన సంవత్సర వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని భక్తులు అభిప్రాయపడ్డారు.



# తెలంగాణ గడ్డపై సబ్బండ వర్గాల రాజ్యాధికారమే లక్ష్యం:

## - టీఆర్పీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన అధ్యక్షుడు సింగం అరుణ్ కుమార్ పటేల్..

**కాప్రా, జనవరి 2 (ప్రజాజ్యోతి)** తెలంగాణ గడ్డపై సబ్బండ వర్గాల రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) పనిచేస్తోందని పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న అన్నారు. ఆయన ఆదేశాల మేరకు టీఆర్పీ యువజన విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాలకు యూత్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలను నియమించినట్లు పార్టీ వర్గాలు గురువారం వెల్లడించాయి. ఈ క్రమంలో టీఆర్పీ యువజన విభాగం నూతన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా సింగం అరుణ్ కుమార్ పటేల్‌ను నియమించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ భవిష్యత్తును మార్చే శక్తి యువతేనని చెప్పారు. పదవి అనేది అధికారం కాదని, ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావించాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, సబ్బండ వర్గాల రాజ్యాధికార లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను యువత నిర్వర్తించాలని పేర్కొన్నారు. అనంతరం సింగం అరుణ్ కుమార్ పటేల్ మాట్లాడుతూ జిల్లా యువజన విభాగం అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు తీన్మార్ మల్లన్నకు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చక్రపాణి గౌడ్‌కు, రాష్ట్ర యువజన అధ్యక్షుడు చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. యువతను సంఘటితం చేస్తూ పేదలు, నిరుద్యోగులు, అణగారిన వర్గాల సమస్యలపై ఉద్యమాత్మకంగా పోరాడతామని చెప్పారు. మల్లన్న అడుగుజాడల్లో నడుచుకుంటూ గడప గడపకు పార్టీ సందేశాన్ని తీసుకెళ్లి, తెలంగాణలో ప్రజారాజ్య స్థాపన కోసం యువతను ముందుండి నడిపిస్తామని తెలిపారు.



# బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులపై చర్యలేవి?

**- ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వ స్పందననే కరువా?**

**- తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి!**



**కాప్రా, జనవరి 2 (ప్రజాజ్యోతి)** ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్ యాప్స్ యువత ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని, వీటిని వెంటనే అరికట్టాలని ఎన్ బీ ఎం ఐ మెడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ ఆందోళన వ్యక్తం చేశారు. సులభంగా డబ్బు సంపాదించొచ్చన్న మాయలో పడిన యువత ఈ బెట్టింగ్ యాప్స్‌కు బానిసలై, ఆర్థికంగా నష్టపోవడంతో పాటు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆయన అన్నారు. బెట్టింగ్ యాప్స్ కారణంగా అప్పుల పాలై, కుటుంబ కలహాలు, ఆత్మహత్యలు వంటి విషాద ఘటనలు చోటు చేసుకుంటున్నాయని రవి రాజ్ రాథోడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ యాప్స్ లక్ష్యంగా మారుతున్నారని, సోషల్ మీడియా ద్వారా ఆకర్షణీయమైన ప్రకటనలు చూపించి మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ యాప్స్‌పై కఠిన చట్టాలు అమలు చేయాలని, అక్రమ బెట్టింగ్ నిర్వహించే సంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బ్యాంకులు, డిజిటల్ పేమెంట్ గేట్వేలు ఇలాంటి యాప్స్‌కు సహకరించకుండా నియంత్రణలు విధించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా పెట్టాలని, యువత ఈ మోసపూరిత బెట్టింగ్ యాప్స్‌కు దూరంగా ఉండి తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని రవి రాజ్ రాథోడ్ పిలుపునిచ్చారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, పోలీసు శాఖలు సమన్వయంతో వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలు తీసుకెళ్లాలి

**-బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి**

**-కార్తీక్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొలన్ ప్రదీప్ రెడ్డి, మంచర్ల శ్రీనివాస్**



**రాజేంద్రనగర్, జనవరి 02 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందరరేగా శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ మెంబర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొలన్ ప్రదీప్ రెడ్డి, మంచర్ల శ్రీనివాస్. ఈ సందరరేగా మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఒక హామీని అమలు చేయకుండా రెండేళ్లు కాలయాపన చేసింది అన్నారు. ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించి చైతన్యం చేయాలన్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతు ముదిరాజ్, గుంటి చరణ్, రమేష్, వెంకట్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య శబరిమల యాత్రకు బయలుదేరిన ఆర్.కే. రాజు గురుస్వామి శిష్య బృందం



**బాలానగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ హెచ్ ఏ ఎల్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధల నడుమ శబరిమల అయ్యప్ప స్వామి యాత్ర ఘనంగా ప్రారంభమైంది. 46 రోజుల కఠిన దీక్షను నియమ నిష‘లతో పూర్తి చేసిన ఆర్.కే. రాజు గురుస్వామి శిష్య బృందం పవిత్రమైన ఇరుముడి కట్టుకుని శబరిమల మహా యాత్రకు బయలుదేరింది. ఈ సందరరేగా అయ్యప్ప స్వామి మాలధారణ కార్యక్రమం భక్తులతో కిటకిటలాడింది. మురళిధరన్ గురుస్వామి, రమణ గురుస్వామి, బాబు గురుస్వామి సహా పలువురు గురుస్వాములు యాత్రలో పాల్గొని స్వాములకు ఆశీర్వచనాలు అందించారు. మొత్తం 200 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, 21 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి ధరించి శబరిమల యాత్రకు సిద్ధమయ్యారు. “స్వామియే శరణం అయ్యప్ప” నినాదాలతో దేవాలయ ప్రాంగణం మార్మోగగా, భక్తులంతా శాంతి, ఐక్యత, ఆధ్యాత్మిక వాతావరణంలో యాత్రకు సాగనంపారు. ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని నింపిందని స్థానికులు తెలిపారు.

### శివానగర్‌లో డ్రైనేజీ, నాలా ప్రహరీ గోడ సమస్యలపై వినతి

**బోయిన్ పల్లి, జనవరి 2 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ వార్డు నెంబర్ 2 శివానగర్‌లోని కాశి శివలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక నర్మదా మల్లికార్జున్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం మాదారపు అశోక్ కుమార్, బీజేపీ వార్డు నెంబర్ 2 మాజీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందరరేగా శివాలయం వెనుక భాగంలో ఏర్పడుతున్న భూగర్భడ్రైనేజీ సమస్యతో పాటు వార్డు నెంబర్ 2లోని నాలా ప్రహరీ గోడ నిర్మాణ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కమిటీ సభ్యులు కోరారు. దీనికి స్పందించిన భానుక నర్మదా మల్లికార్జున్, ఈ అంశాలను కంటోన్మెంట్ సీఈవో దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు రాములు, సభ్యులు ఐలయ్య, జనార్ధన్, కుమార్, యాదగిరి, ఎల్లేష్, మల్లేష్ గౌడ్, కనకేందర్ తదితరులు పాల్గొన్నారు.



### మాజీ మంత్రి హరీశ్ రావు కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ జనవరి 2(ప్రజా జ్యోతి)** బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ శాసనసభ ఉప ఫ్లోర్ లీడర్ గా నియమితులైన మాజీ మంత్రి హరీశ్ రావు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకె ఇచ్చి శాలువాతో సత్కరించి అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాఘవేందర్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆకుల అశోక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ సందర్భంగా జంపన ప్రతాప్‌కు శుభాకాంక్షలు



**బోయినపల్లి, జనవరి 2. (ప్రజాజ్యోతి):** న్యూ ఇయర్ 2026 సందర్భంగా న్యూ బోయినపల్లి రజక సంఘం ప్రతినిధులు ఆల్ ఇండియా కంటోన్మెంట్ బోర్డ్స్ అసోసియేషన్ వైస్ ఛైర్మెన్ జంపన ప్రతాప్‌ను బోయినపల్లి ప్లే గ్రౌండ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా ఆయనకు పుష్పగుఛరే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు సత్యనారాయణ, యాదగిరి, మధు, బాలరాజు, రెజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు. సంఘ ఐక్యతతో పాటు క్రీడా రంగ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని ఈ సందరరేగా ప్రతినిధులు ఆకాంక్షించారు.

## విషపూరిత ఆహారంతో మూడేళ్ల బాలుడు మృతి

**తమ్మలోనిగూడా పౌల్ట్రీ ఫారంలో విషాద ఘటన**

**పలువురికి అస్వస్థత, నిలకడగా ఆరోగ్య పరిస్థితి**



**యాచారం, జనవరి 02 (ప్రజాజ్యోతి):** ప్రమాదవశాత్తు విషపూరిత ఆహారం తీసుకున్న వారిలో ఓ మూడేళ్ల బాలుడు మృత్యువాత పడ్డాడు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు తమ్మలోనిగుడలో ప్రుథ్వీచారికి చెందిన పౌల్ట్రీ ఫారంలో గత కొంతకాలంగా జాయ్‌దోర్ అలీ (24), రోమేసా ఖాతమ్ (19) అనే వ్యక్తులు పనిచేస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 1న సాయి రెడ్డిగూడెంలోని మరో పౌల్ట్రీ ఫామ్ లో పనిచేస్తున్న జాయ్‌దోర్ బంధువులు అబ్దుల్ మాలిక్ (36), బనేసా ఖాతుమ్ (28), మజుదా ఖాతున్ (12), మాముని (8), ఆరిఫుల్ (3) తమ్మలోనిగూడకు వచ్చారు. అయితే అదేరోజు జాయ్‌దోర్ అలీ నివాసంలో బంగాళాదుంప కూర, బొమ్మిడి చేపల వంట వండి అంతా భోజనం చేశారు. భోజనానంతరం తాము తీసుకున్న భోజనంలో విషపూరిత లక్షణాలు ఉండడంతో వెంటనే వారందరినీ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా మాముని ఆరిఫుల్ ను నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. మూడేళ్ల మాముని ఆరిఫుల్ చికిత్స పొందుతూ దురదృష్టవశాత్తు మృతి చెందారు. మిగిలిన వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు నిర్ధారించినట్లు పోలీసులు చెప్పారు.

## అడిషనల్ డీసీపీ హనుమంతరావు ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గాదె శివ చౌదరి



**కూకట్ పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి) :** నూతన సంవత్సరం సందరరేగా శుక్రవారం అడిషనల్ డీసీపీ హనుమంతరావు ని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదే శివ చౌదరి, మిత్ర బృందం తో కలిసి అడిషనల్ డిసిపి కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## హూమ్ గార్డ్ కు సైబరాబాద్ సీపీ ఆత్మీయ పరామర్శ



**శేరిలింగంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి):** ట్రాఫిక్ విధుల్లో గాయపడ్డ మదాపూర్ ట్రాఫిక్ పీఎస్ కు చెందిన హెూమ్ గార్డ్ ఎండీ నయీముద్దీన్ ను ఈరోజు మెడికవర్ ఆసుపత్రి (హైటెక్ సిటీ) లో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ యం. రమేష్, ఐపీఎస్.పరామర్శించారు. ఈ సందరరేగా వైద్య సేవకు అయ్యే ఖర్చు బాధ్యత పోలీస్ డిపార్ట్ మెంట్ తీసుకుంటుందని వారి కుటుంబసభ్యులకు భరోసానిచ్చారు. సీపీ వెంట మాదాపూర్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మాదాపూర్ ఏడీసీపీ ఉదయ్ రెడ్డి,మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎ.శ్రీధర్ కుమార్,సిబ్బంది ఉన్నారు.గత నెల డిసెంబర్ 30 వ తేదీన ఉదయం పర్వత్ నగర్,జైహింద్ ఎన్క్లేవ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న సమయంలో నయీముద్దీన్ ని కార్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో హెూంగార్డ్ కుడి కాలు విరిగింది. కేసు నమోదు చేసుకున్నా పోలీసులు,కారు నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

## మాధవరం కృష్ణరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**బోయిన్ పల్లి, జనవరి 2. (ప్రజా జ్యోతి):** నూతన సంవత్సరం 2026 సందర్భంగా శుక్రవారం ఉదయం కూకట్ పల్లి నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ను ఓల్డ్ బోయిన్ పల్లి హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా 119 డివిజన్ సెక్రటరీ మేకల హరినాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రీ యాదగిరి కలిసి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని, నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం కావాలని వారు ఆకాంక్షించారు.

# సరికొత్త ఆలోచనలతో నూతన సంవత్సరంలో ప్రజలందరూ నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలి

**-ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాలు వెల్లివిరియాలని..**

**ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి**

**- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి) :** 2026 నూతన సంవత్సరం పురస్కరించుకొని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ని ఖైత్లాపూర్ లోని వారి నివాసంలో కూకట్ పల్లి నియోజకవర్గం డివిజన్ ల నాయకులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంత సుఖ సంతోషాలతో ఉండాలని, పార్టీ పటిష్టతకు మరింత పాటు పడాలని సూచించారు. ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు, ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనసూర్తిగా ఆకాంక్షిస్తున్నారన్నారు. భవిష్యత్ కోసం కష్టపడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సరికొత్త ఆలోచనలతో నూతన సంవత్సరంలో జోష్ తో ముందుకు సాగాలని ఆశీస్తున్నానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానికి అందరం ఎల్లవేళలా అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష? రాజ్ పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాల్ సుధాం, సుంకన్న, విఠల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు ప్రకాష్ ముదిరాజ్, అరుణ్ గౌడ్, జమీల్, కనకయ్య, రాము, మహేష్ గౌడ్, శేఖర్ గజానంద్, శివ జిల్లా, బాల, నరసింహా యాదవ్, సప్పిడి భాస్కర్, నాగేందర్, అంజి రెడ్డి, జిబిన్, బాలయ్య, శ్రీనివాస రెడ్డి, ఆది రెడ్డి, చోట మొయిజ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఎస్ రావు నగర్ లో ట్రాఫిక్ నిబంధనలు బేఖాతర్...

**- ఏఎస్ రావు నగర్ రిజర్వేషన్ కౌంటర్ సమీపంలో ట్రాఫిక్ సమస్యలు..**

**- తోపుడు పూల పండ్ల స్ట్రీట్ ఫుడ్ బండ్లతో రోడ్ల ఆక్రమణ!**

**- పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్యలు,**

**- అధికారుల మౌనంలో ఆంతర్యం ఏమిటి?**



**కాప్రా, జనవరి 2 (ప్రజాజ్యోతి)** ఏఎస్ రావు నగర్ పరిధిలో తోపుడు బండ్లు, పూల బండ్లు, పండ్ల బండ్లు, స్ట్రీట్ ఫుడ్ బండ్లు రోడ్లపై విచ్చలవిడిగా పెట్టుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. వీటి వలన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానిక ప్రజలు అధికారులకు ఎన్నో పర్యాయాలు ఫిర్యాదు చేసినప్పటికీ కూడా స్పందించక పోవడంలో మున్సిపల్ అధికారుల పాత్ర ఏమన్నా ఉందా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వాహనాలు నిలిచిపోవడం, అకస్మాత్తుగా మలుపులు తిప్పాల్సి రావడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా భాష్యం హై స్కూల్ ఎదుట ఉదయం, సాయంత్రం వేళల్లో బండ్ల రద్దీ ఎక్కువగా ఉండటంతో స్కూల్‌కు వెళ్లే సమయంలో, స్కూల్ వదిలే సమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి చిన్నపిల్లల భద్రతకే ముప్పుగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన కాకుండా రోడ్డుపైనే బండ్లు నిలబెట్టడంతో వాహనదారులకు తప్పించుకునే అవకాశం లేక ఎదురెదురుగా ఢీకొనే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు ట్రాఫిక్ సమస్యపై ఫిర్యాదులు చేసినా మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల రహదారి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడటంతో పాటు ప్రమాదాల ముప్పు పెరుగుతోందని వాహనదారులు వాపోతున్నారు.

**ట్రాఫిక్, మున్సిపల్ సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టాలి..**

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై ఉన్న తోపుడు బండ్లు, పూల బండ్లు, పండ్ల బండ్లు, స్ట్రీట్ ఫుడ్ బండ్లను పక్కనే ఉన్న ఏఎస్ రావు నగర్ గ్రౌండ్‌కు తరలించడంతో పాటు, అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# శేరిలింగంపల్లి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,జనవరి 02 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. నూత న సంవత్సరం సందరరేగా హైదర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోజు నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్‌ని మర్యాద పూర్వకంగా కలసి శుభా కాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర రేగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడు తూ... నియోజకవర్గ ప్రజలందరికీ నూత న సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యోజకవర్గప్రజలందరూ సుఖశాంతులతో,ఆయురారోగ్యాలతో,సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. తాను అన్ని వేళలా అన్ని వర్గాల ప్రజలకు అండగా అందుబాటులో ఉంటానని తెలిపారు. అదేవిధంగా మన ప్రియతమ నాయకుడు,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం చేపడుతున్న కృషిని కొనియా డారు. ఈ సంవత్సరంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు లు మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీని బలోపేతంచేయాలి అని నియో జకవర్గ నాయకులకు దిశా నిర్దేశం చేశా రు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర్ రెడ్డి,జిల్లా మహిళా నాయకురా లు పద్మిని,మహిళా సీనియర్ నాయకురాలు పార్వతితో పాటు నాయ కులుకావూరి ప్రసాద్,సాంబశివరావు,వెంకటయ్య,బీ కే ఎంక్లేవ్ సత్తిరెడ్డి,జర్నలిస్ట్ మారుతికుమార్,మాణిక్యం రాజిరెడ్డి, నాగార్జున రెడ్డి, జ్యూస్ మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ ముత్యాల ముగ్గుల పోటీలు



### - మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, తాడి బోయిన రామస్వామి

**శేరిలింగంపల్లి,జనవరి 02 (ప్రజాజ్యోతి):** మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెలేరే అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ,5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా శుక్రవారం బీహెచ్ఈఎల్ టౌన్షిప్ లో గల శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు,తారానగర్ లో గల విద్యానికేతన్ హైస్కూల్ నందు ఉపాధ్యాయినులకు,విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెలేరే అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ....పరిశుభ్రత,ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్క ృతి,సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గరకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో ప్రిన్సిపాల్ కవిత, విజయలక్ష్మి, రమ్య విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో 30ం 30 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యాపకురాళ్ళు కనకదుర్గ,వందన, ప్రజ్వల,జ్యోతిర్మయి, స్కూల్ కరస్పాండెంట్ రామాచారి మరియు ఫ్రెండ్స్ వెలేరే అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అరికేపూడి గాంధీ హయంలో ఆటకెక్కిన శిలాపలకాలు

### - జవహర్ కాలనీలో 25 లక్షల నిధులతో నిర్మించిన శిలాపలకం శిథిలావస్థలో ఉంది..
### కాలనీ వాసుల డబ్బుతో టెంట్,మైకు,పూల దండలు,షాల్వలు,కొబ్బరికాయలతో ఘనంగా ఏర్పాటు చేసిన శిలాపలక
### 25 నెలలు పూర్తి కావస్తున్నా 25 ఇటుకలు కూడా పెట్టని దుస్థితి..
### అరికేపూడి కి అధికార వ్యామోహం తప్ప...ప్రజా సమస్యల పరిష్కారం మీద దృష్టి లేదు
### ఎమ్మెల్యే ఎన్నికలు అప్పుడు శిలాపలకాలు పెట్టారు మళ్ళీ సిహెచ్ఎంసి ఎన్నికల దృష్ట్యా మళ్ళీ ఇప్పుడు శిలపలకలు పెడుతున్నారు..
### పనులు కానీ శిలాపలకాల పేరుతో ప్రజలను



### మభ్యపెడుతున్న వైనం...
### మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి

**శేరిలింగంపల్లి,జనవరి 02 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ జవహర్ కాలనీ లో పార్క్ ప్రహరీ గోడ నిర్మాణానికి 25 లక్షల నిధుల పేరిట 25 నెలల క్రితం అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే తో పాటు పెద్ద పెద్ద నాయకులు హాజరై కాలనీ వాసులచే టెంట్,మైకు,పూల దండలు,షాల్వాలు,కొబ్బరి కాయలతో శిలపలకాం ఏర్పాటు చేయటం జరిగినది. 25 నెలలు గడుస్తున్నా చెప్పులు అరిగెల కాలనీ వాసులు ఎమ్మెల్యే చుట్టూ తిరిగిన పనులు ప్రారంభం కాలేదు. మళ్ళీ ప్రజలను మభ్యపెట్టడానికి మళ్ళీ కొత్త శిలాపలకలు పెడుతున్నారు. ఇలాంటి కోట్లాది రూపాయల పనులు కానీ శిలాపలకలు శిథిలావస్థలో ఉన్నాయి. ప్రజల ఓట్ల కోసం పనులు కానీ శిలాపలకల గురించి ప్రజలు ఆలోచించి వాస్తవాలు గ్రహించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సలీం, చందర్ రావు, గౌస్, ప్రమోద్, అనంత రెడ్డి,సునీత,శభనా తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి మేయర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి.




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఖైరతాబాద్,జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి గారిని మర్యాదపూర్వకంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా డివిజన్ లోని సమస్యలను, నూతనంగా ఏర్పాటు చేసే కమిషనర్ కార్యాలయాలు మార్చే విషయంపై చర్చించారు.. ఈ సందరరేగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లోని వివిధ ప్రధాన సమస్యలను కొత్త సంవత్సరంలో పరిష్కరించే దిశగా హామీ ఇచ్చినందుకు మేయర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డివిజన్ లను హయత్ నగర్ ప్రాంతంలో బొమ్మల గుడి రోడ్డు ఎన్నో సంవత్సరాల క్రితం వేయడం జరిగింది. అది ఇప్పుడు విపరీతమైన గుంతలు ఏర్పడి దాదాపు 20 నుండి 30 కాలనీలా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, దిన దిన అభివృద్ధి చెందుతూ శివారు ప్రాంతం కావడంతో రూ 1.00 కోట్ల నిధులతో 23 ఫీట్ల వెడల్పుతో నూతన సీ.సీ రోడ్డును నిర్మించబోతున్నామని బొమ్మల గుడి ప్రాంత ప్రజలకు శుభవార్తను తెలియజేశారు. సహకరించిన కమిషనర్ , మేయర్ గారికి, ఎల్.బి నగర్ జోనల్ కమిషనర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాగోల్ కమిషనర్ కార్యాలయాన్ని పెద్ద అంబర్పేట్ లో ఏర్పాటు చేస్తున్న విషయంపై హయత్ నగర్ లో ఉన్న మండల ఆఫీస్ ఆవరణంలో అన్ని సౌకర్యాలతో ఉన్న ప్రాంతాల్లో కమిషనర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే దిశగా కార్యచరణ చేరాలని అన్నారు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దుండిగల్ కొంపల్లి కాంగ్రెస్ నేతలు కూన శ్రీశైలం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు



**కుత్బుల్లాపూర్ జనవరి 2(ప్రజా జ్యోతి)** నూతన సంవత్సర సందరరేగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శుభాకాంక్షలు తెలిపిన దుండిగల్ మున్సిపల్ మరియు కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బెంగుళూరు శ్రీనివాసరెడ్డి, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్ రెడ్డి , కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్ము దేవేందర్, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, యాదిరెడ్డి, ముత్యం రెడ్డి, బండి శ్యామ్ గౌడ్, మల్లేష్ యాదవ్, పూర?చందర్, అంజి ముదిరాజ్, అశోక్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, కావలి నవీన్, బండి శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, బాబీ గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గేమ్ బెట్టింగ్ విషయంలో ఆటో డ్రైవర్‌పై హత్యాయత్నం



**బోయినపల్లి, జనవరి 2 (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి పరిధిలో లూడో గేమ్‌లో డబ్బు బెట్టింగ్ విషయ ంలో జరిగిన గొడవ హత్యాయ త్నానికి దారి తీసింది. ఈ ఘటనపై ఫర్హానా బేగం (27) శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై శివ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం, జనవరి 1న మధ్యాహ్నం 3.15 గంటల సమయంలో ఆమె మేనమామ షేక్ షకీల్ (38), ఆటో డ్రైవర్, ఓల్డ్ బోయినపల్లి చెక్‌పోస్ట్ సమీపంలోని రేణుక వైన్ షాప్ పర్మిట్ రూమ్‌లో లూడో గేమ్ ఆడారు. గేమ్‌లో గెలిచిన షేక్ షకీల్ రూ.500 ఇవ్వాలని అడగగా, ఉదయ్ కిరణ్ సోదరుడు ఆర్. సాయి కిరణ్ అలియాస్ బియ్యం సాయి కత్తితో దాడి చేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన షేక్ షకీల్‌ను హుటాహుటిన రాఘవేంద్ర హాస్పిటల్‌కు, అనంతరం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. ఈ ఘటనపై బోయిన్ పల్లి ఎస్సై శివ శంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బైకును ఢీకొన్న కారు.. ఇద్దరికీ గాయాలు

### - చౌదర్పల్లి గేటు సమీపంలో రోడ్డు ప్రమాదం



**యాచారం, జనవరి 02 (ప్రజాజ్యోతి):** ద్విచక్ర వాహనాన్ని ఓ కారు ఢీకొనడంతో ఓ ఇద్దరు వ్యక్తులు గాయాల పాలయ్యారు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు చింతపట్లకి చెందిన శ్రీకాంత్ (24) కాకులారం సిద్ధు (17) ద్విచక్ర వాహనంపై తమ గ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో చౌదర్పల్లి గేట్ సమీపంలో ఎదురుగా వస్తున్న కారు డ్రైవర్ నిర్లక్ష్యం గా వాహనం నడుపుతూ ద్విచక్ర వాహ నాన్ని ఢీ కొట్టాడు. దీంతో బైకుపైనున్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మహిళ అదృశ్యం



**బోయినపల్లి, జనవరి 2 .(ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి పరిధిలో ఓ మహిళ అనుమానాస్పదంగా అదృశ్యమైన ఘటన పై భర్త పోలీసులను ఆశ్రయించాడు. బాపూజీనగర్‌కు చెందిన రాతావత్ డాకియా (28), కూలీ, ఈ మేరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం, 2016లో వివాహమైన తన భార్య శిరోతి (28) డిసెంబర్ 30న ఉదయం పనికి వెళ్లిన అనంతరం ఇంటికి తిరిగి రాలేదని తెలిపారు. మధ్యాహ్నం ఇంటికి వచ్చేసరికి ఆమె కనిపించకపోవడంతో పాటు ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందన్నారు. ఆమె బట్టలు, బంగారు కమ్మలు, మట్టెలు, రూ. 2000 నగదు తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదు ఆధారంగా ఎస్సై శివ శంకర్ కేసు నమోదు చేసి, మహిళ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## వనస్థలిపురం కాలనీలలో సిసి రోడ్లు ప్రారంభం

**-కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం డివిజన్‌లోని ఎఫ్.సి.ఐ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.సి.ఐ కాలనీ వెలాఫేర్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగాఎఫ్.సి.ఐ కాలనీ అధ్యక్షులు ఆదినారసింహరావు ఉపాధ్యక్షులు రాజు యాదవ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఈ.సి సభ్యులు శ్రీమతి జక్క అనురాధ మహేందర్ రెడ్డి శ్రీమతి గజ్జెల ఝాన్సీ అలాగే శ్రీ రామ్ రెడ్డి బాల్ రెడ్డి క్రిస్టియన్ కాలనీ అధ్యక్షులు హరిందర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని, సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు. కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న కార్పొరేటర్ గారికి కాలనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్‌కు శుభాకాంక్షలు



**బోయినపల్లి, జనవరి 2. (ప్రజా జ్యోతి):** నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకుని ఓల్డ్ బోయినపల్లి వీఆర్ఎస్ డివిజన్ నాయకులు కంటోన్మెంట్ ఎమ్మెల్యేను, హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం అంజయ్యనగర్‌లోని కార్పొరేటర్ నివాసంలో అంజయ్యనగర్ రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మెన్ మక్కాల సత్యనారాయణ ఆధ్వర్యంలో వీఆర్ఎస్ డివిజన్ నాయకులు బల్రాజు, నాగేష్, కృషా?రెడ్డి, సరోజాదేవి తదితరులు కార్పొరేటర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తనపై ఇంత ఆదరణ, ప్రేమ చూపిస్తున్న నాయకులు, కార్యకర్తలు, ప్రజల పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజాసేవకుడిగా నిరంతరం పనిచేస్తానని అన్నారు.



# జనవరి 3 నుంచి రాష్ట్రపతి నిలయంలో రెండో ఉద్యాన్ ఉత్సవ్ ప్రదర్శన



**శేరిలింగంపల్లి,జనవరి 02 (ప్రజాజ్యోతి):** ప్రజా భాగస్వామ్యం,పర్యావరణ స్పృహను ప్రోత్సహించే ప్రయత్నాల్లో భాగంగా భారత రాష్ట్రపతి శీతాకాల నివాసమైన రాష్ట్రపతి భవన్‌లో 2026 జనవరి 3 నుంచి 11 వరకు ఉద్యాన్ ఉత్సవ్ రెండవ ప్రదర్శన జరగనుంది. రాష్ట్రపతి నిలయాలను పౌర భాగస్వామ్యానికి, పర్యావరణ స్పృహకు కేంద్రాలుగా మార్చాలనే భారత రాష్ట్రపతి ఆకాంక్ష మేరకు ఈ ఉత్సవం నిర్వహిస్తున్నారు. దీనిని రాష్ట్రపతి నిలయం ఆధ్వర్యంలో వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్వహిస్తుండగా.. 'మేనేజ్' సహకారం అందిస్తోంది. ఉద్యాన్ ఉత్సవ్ 2026'లో సుమారు 120 ప్రదర్శకులతో 50 నేపథ్య స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఇవి వ్యవసాయ రంగంలో ఆవిష్కరణలు,వ్యాపార అవకాశాలు,విలువ ఆధారిత ఉత్పత్తులకు వేదికగా నిలుస్తాయి. ఇక్కడ సందర్శకులు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే గ్రీన్ నాలెడ్జ్ హబ్.. పోషక విలువలున్న చిరుధాన్యాల ఉత్పత్తులను ప్రోత్సహించే మిల్లెట్ మండి, స్టార్టప్ హబ్.. సేంద్రీయ ఉత్పత్తులు, జీఐ ట్యాగ్ ఉత్పత్తులు, గిరిజన హస్తకళల ప్రదర్శనకు ఎకో బజార్.. బయో ఇన్‌పుట్స్, నర్సరీ మొక్కల విక్రయానికి ప్లాంట్ అండ్ ప్రొడ్యూస్.. 59 రైతు ఉత్పత్తిదారుల సంఘాల నుంచి నేరుగా ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు జోన్,ఫామ్-2-ఎంటర్‌ప్రైజ్ వంటి వివిధ విభాగాలను చూడవచ్చు. ఈ ఉత్సవంలో భాగంగా ప్రతిరోజూ వైవిధ్యభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. వీటిలో భరతనాట్యం, కథక్, కూచిపూడి వంటి శాస్త్రీయ నృత్యాలు.. పేరిణి శివతాండవం, ఒగ్గు డోలు, మాధురి నృత్యం వంటి ప్రాంతీయ కళారూపాలు.. సంగీత కచేరీలు, హరికథ, బుర్రకథ వంటి వారసత్వ కళలు, వివిధ రకాల సంగీత కచేరీలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ప్రదర్శనలో సమాజ భాగస్వామ్య ముఖ్య ఆకర్షణగా నిలవనుంది. కుండల తయారీ, కూరగాయలపై చెక్కడాలు, విత్తన బంతుల తయారీ వంటి నేర్చుకుంటూ చేసే పనులు ద్వారా యువతలో పర్యావరణ పరిరక్షణపై అవగాహనను పెంపొందించేందుకు రూపొందించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులైన హైడ్రోపోనిక్స్, ఆక్వాపోనిక్స్, సహజ రంగుల వెలికితీతపై ప్రత్యక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. క్విజ్ పోటీ,విష్ ట్రీ-మై ప్రామిస్ టు ఇండియా వంటి ప్రత్యేక కార్యక్రమాలు కూడా ఉన్నాయి. ఈ ఉత్సవం జ్ఞానాన్ని పంచుకునే వేదికగా కూడా నిలవనుంది. ఇందులో భాగంగా నిపుణుల ఆధ్వర్యంలో సహజ, సేంద్రీయ వ్యవసాయం, వాతావరణ మార్పులకు తట్టుకునే వ్యవసాయ సాంకేతికతలు,చిరు ధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులు వంటి అంశాలపై ఐఐఎంఆర్, ఐఐఓఆర్ ఏపీఈడీఏ వంటి ప్రముఖ సంస్థలతో వర్క్‌షాప్‌లు, పరస్పర చర్చా సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చామంతి, సెలోసియా, బంతిపూలు, పాయిన్‌సెట్టియాలు ఇతర కాలానుగుణ పూలతో రూపొందించిన విభిన్న నేపథ్య పుష్ప అలంకరణలు ఏర్పాటు చేశారు. సృజనాత్మకంగా అలంకరించిన పుష్ప ప్రదర్శనలు ఉత్సాహభరితమైన పండుగ వాతావరణాన్ని కలిగిస్తాయి. ఈ ఉద్యాన్ ఉత్సవ్ అందరికీ ఉచితంగా ప్రవేశాన్ని కల్పిస్తోంది. ప్రతిరోజూ ఉదయం 10.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు రాష్ట్రపతి నిలయం ప్రధాన పచ్చిక బయళ్లలో జరుగుతుంది. ప్రజలకు గేట్ నంబర్ 2 ద్వారా ప్రవేశం కల్పించారు. సందర్శకులు తమ ప్రవేశాన్ని రాష్ట్రపతి భవన్ విజిట్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు లేదా విజిటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో ఏర్పాటు చేసిన కియాస్క్‌ల వద్ద నమోదు చేసుకోవచ్చు. 11 రోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవానికి సంబంధించిన వివరాలను రాష్ట్రపతి నిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్,వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ జస్బీర్ సింగ్, మేనేజ్ డైరెక్టర్ డాక్టర్ శైలేంద్ర, రాష్ట్రపతి నిలయం మేనేజర్ డాక్టర్ కే రజనీ ప్రియ మీడియాకు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ అనుగు నరసింహారెడ్డి, రాష్ట్రపతి నిలయం ప్రజా సంబంధాల అధికారి కుమార్ సమ్రేష్ కూడా ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణులు అందరూ ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా ఎదగాలి

**వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో మన సత్తా చాటాలి**

**రాజ్యాధికారమే లక్ష్యంగా విశ్వబ్రాహ్మణులు ముందడుగు వేయాలి**





**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 02 (ప్రజాజ్యోతి)** విశ్వబ్రాహ్మణులు తమ ఉనికిని స్థిరంగా చేసుకుంటూ రాజకీయంగా ఎదగాలని,ఏ పార్టీలో ఉన్న ఏ స్థాయిలో ఉన్న విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ ఆచార్యులు, తెలంగాణ రాష్ట్ర మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష?మాచారి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సంఘం అధ్యక్షులు ఆందోజు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు అందోజు శ్రీనివాసచారి సభా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులు ప్రసంగించారు. అనంతరం అందోజు శ్రీనివాస చారి మాట్లాడుతూ దాయిలు వేరైనా పంచదాయలు అందరూ ఒక్కటేనని నియోజకవర్గంలోని అన్ని సంఘాలను ఏకం చేస్తూ విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇతర రాష్ట్రాల నుండి బ్రతుకుతెరువు కోసం వచ్చిన వారు కులవృత్తుల్లో తలదూరుస్తూ మన కులవృత్తులను ధ్వంసం చేస్తున్నారన్నారు. రాబోయే జిహెచ్ఎంసి,ఇతర ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణ సోదరులు బరిలో నిలిచి ప్రజా ప్రతినిధులుగా గెలుపొంది విశ్వబ్రాహ్మణుల గొప్పదనాన్ని నేటి సమాజానికి తెలియజేయాలన్నారు. ఎన్నికల బరిలో నిలిచిన మన అభ్యర్థులకు మనం సంపూర? మద్దతు ప్రకటించాలన్నారు. అనంతరం నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు అందోజు సత్యం చారి మాట్లాడుతూ ఒకవైపు విశ్వబ్రాహ్మణ నాయకుడిగా జాతికి తన వంతు శక్తి వంచన లేకుండా సహాయ సహకారాలు అందిస్తూనే మరోవైపు రాజకీయాల్లో రాణిస్తూ స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి అత్యంత సన్నిహితులైన నలుగురు,ఐదుగురు వ్యక్తుల్లో ఒక్కడిగా తాను ఉండడం తనకు గర్వంగా ఉందన్నారు. పంచ వృత్తుల వారు( మను,మయ, త్వష్ట,శిల్పి,విశ్వజ్ఞ)సమాజానికి వెన్నుముకగా నిలిచిన విశ్వబ్రాహ్మణుల జీవితాలు నేడు చిన్నాభిన్నం అవుతున్నాయి అన్నారు. వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో పోటీ చేసే విశ్వబ్రాహ్మణ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ పర్వతం శ్రీనివాస చారి మాట్లాడుతూ పూర్వవైభవం తీసుకురావడానికి ప్రభుత్వం తగిన తోడ్పాటు అందించాలని కోరారు. సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర వెలకట్టలేనిదని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కమిటీ సభ్యులు, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసాచారి,నాగోజు రామాచారి, సాల్వా చారి, మహిళా సమాఖ్య నాయకురాలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం స్థాయి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు సుమారు 300 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గము కమిటీ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# పసుమాముల కళానగర్ గ్రామాలలో ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరాలు ప్రారంభం

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 02 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్,ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో శుక్రవారం పసుమాముల, కళానగర్ గ్రామాలలో శీతాకాల ప్రత్యేక శిబిరాలను కళాశాల ప్రిన్సిపల్ డా.పి.సురేష్ బాబు ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేగా మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 వాలంటీర్లు కళానగర్ లో, యూనిట్ 2 వాలంటీర్లు పసుమాముల గ్రామంలో జనవరి 8 వరకు, ఏడు రోజులపాటు గ్రామంలో ఉంటూ గ్రామస్తుల సహకారంతో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ప్రజా ప్రతినిధి కొత్త జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ వాలంటీర్లు మా గ్రామానికి సేవ భావంతో రావడం సంతోషమని మా గ్రామం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురావు, కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ బి. నరసింహ,




అధ్యాపకులు రమాదేవి, సుబ్రహ్మణ్యం, శ్రీపతి నాయుడు, నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యాదగిరి రెడ్డి, శారదా దేవి, మరియు స్థానికులు బిక్షపతి, బాలరాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా పతకానికి బాలానగర్ ఎస్ఐ హాజీ మియా ఎంపిక..!




**బాలానగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)గా విధులు నిర్వహిస్తున్న హాజీ మియాకు రాష్ట్ర ప్రభుత్వం అరుదైన గౌరవం కల్పించింది. విశేషమైన, ఉత్తమ సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం ఆయనకు అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఉత్తమ సేవా పతకం'ను ప్రకటించింది. తెలంగాణ పోలీస్ శాఖలో చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేసే అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యున్నత పురస్కారాలలో ఉత్తమ సేవా పతకం ఒకటి. హాజీ మియా చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పతకానికి ఎంపికయ్యారు. ఈ సందరరేగా, బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఎస్ఐ హాజీ మియాను ప్రత్యేకంగా అభినందించారు. సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ.. తెలంగాణ పోలీస్ శాఖకు విశేషమైన సేవలందించినందుకుగాను బాలానగర్ ఎస్ఐ హాజీ మియా ఉత్తమ సేవా పతకానికి ఎంపిక కావడం మాకు గర్వకారణం. విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీతో పనిచేసే అధికారులకు ప్రజల గుర్తింపుతో పాటు ప్రభుత్వ గుర్తింపు కూడా లభిస్తుంది. ప్రతి పోలీస్ అధికారి చట్ట పరిధిలో ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందించాలి. విధుల్లో రాణించి పతకాలు పొందడం అనేది మన జీవితంలో మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. హాజీ మియా ఎంపిక తోటి అధికారులకు, సిబ్బందికి ఆదర్శప్రాయం" అని పేర్కొన్నారు. ఎస్ఐ హాజీ మియా రాబోయే రోజుల్లో మరింత ఉన్నతమైన సేవలు అందించాలని సీఐ రాజు ఆకాంక్షించారు.

# ఘనంగా తిరువాతిర మాతృ దినోత్సవ వేడుకలు..

### -గీతా జయంతి..

**కాప్రా, జనవరి 2 (ప్రజాజ్యోతి)** స్థానిక సాయిబాబా గుడి ఆవరణలో నేడు బాలగోకులం భాగ్యనగర్‌కు అనుబంధంగా ఉన్న సైనిక్‌పురి మరియు మల్కాజిగిరి నగర్ గోకులం ఆధ్వర్యంలో గీతా జయంతి మరియు తిరువాతిర మాతృ దినోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువల ఆధారంగా విద్యాబోధన అందించే సంస్థగా బాలగోకులం పనిచేస్తోందని నిర్వాహకులు తెలిపారు. పిల్లల్లో సాంస్కృతిక అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెల్లంకని శ్రీలక్ష్మి హాజరయ్యారు. కార్యక్రమానికి బాలగోకులం ఎగ్జిక్యూటివ్ సభ్యుడు హరికృష?న్, వృందావన్ గోకులం అధ్యక్షుడు సుందర్, యశోద గోకులం అధ్యక్షుడు జయకుమార్ పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందరరేగా తిరువాతిర న



ృత్య ప్రదర్శన, నిత్య శ్లోక పఠనం, భగవద్గీత పఠనం, భజనలు, స్కిట్ వంటి ఆధ్యాత్మిక%– –%సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలు భక్తి, సంస్కృతి మేళవింపుతో ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయని నిర్వాహకులు తెలిపారు.

# బడంగ్‌పేట్ అంగన్వాడీ కేంద్రంలో కనీస సౌకర్యాల లేక విద్యార్థుల ఇబ్బందులు

**- తాగునీరు, విద్యుత్, బాత్రూంలలో నీటి సౌకర్యం లేక విద్యార్థుల అవస్థలు**
**- ఇంత జరుగుతున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**
**- బీజేపీ పార్టీ బడంగ్‌పేట్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి**

**మహేశ్వరం, జనవరి 02,(ప్రజా జ్యోతి)** జిహెచ్ఎంసి పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్‌లో, బడంగ్‌పేట్ నుంచి అల్మాస్‌గూడకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న అంగన్వాడీ కేంద్రంలో కనీస సౌకర్యాలు లేక చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారతీయ జనతా పార్టీ బడంగ్‌పేట్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృషా?రెడ్డి ఆరోపించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో తాగునీరు, విద్యుత్, బాత్రూంలలో నీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు చుట్టుపక్కల ఇళ్ల నుంచి నీటిని తెచ్చుకుని ఉపయోగించుకోవాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. అంగన్వాడీ కేంద్రంలోని టాయిలెట్ల మరమ్మతుల కోసం రూ. 36 వేల రూపాయలు, ఇతర రిపేర్లకు రూ. 17 వేల రూపాయలు మంజూరైనా, డిప్యూటీ కమిషనర్ త్రిలేశ్వరరావు స్పందించడం లేదని ఆరోపించారు. అదేవిధంగా కాలనీవాసులు అంగన్వాడీ కేంద్రం ముందు చెత్తను వేయడంతో తీవ్ర దుర్వాసన, దోమల బెడద ఏర్పడుతోందన్నారు. స్థానిక శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, అక్కడే చెత్తను కాల్చడం వల్ల వచ్చే



పొగను చిన్నారులు పీల్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేకర్ అభివృద్ధి జరిగిందని చెబుతున్నా, అంగన్వాడీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేని పరిస్థితిలో ప్రస్తుత జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ (బడంగ్‌పేట్ కార్పొరేషన్) ఉందని విమర్శించారు. అంగన్వాడీ కేంద్రానికి విడుదలైన నిధులను వినియోగించకుండా దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అదం సంతోష్ కుమార్

## సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్



**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 2 (ప్రజా జ్యోతి):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ అదం సంతోష్ కుమార్ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా అదం సంతోష్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా నిర్మించేందుకు క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తానని తెలిపారు. పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలతో కలిసి ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా బాధ్యతగా కృషి చేస్తానని సీఎంకి, టీపీసీసీ అధ్యక్షుడికి వివరించారు.

# మెట్టు ఇన్స్పెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్న పబ్బతి బాల కిషన్ గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 02 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం చిన్న రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పబ్బతి బాలకిషన్ గౌడ్ శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై. అశోక్ రెడ్డిని మెట్టు పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఆయన ఇన్స్పెక్టర్ కు పూల మొక్కను బహుమతిగా అందజేశారు. ఈ సందరరేగా ఇన్స్పెక్టర్ వై అశోక్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచిగా గెలుపొందడం అభినందనీయమని, చిన్న రావిరాల గ్రామం ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తూ అందరి మన్ననలను అందుకోవాలని ఆకాంక్షించారు.

# ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ లో ఉత్సాహంతో పని చేయాలి

### -ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు




**యాచారం, జనవరి 02 (ప్రజాజ్యోతి):** ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు మేడిపల్లి నక్కర్త లోని హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీసు స్టేషన్ ను సందర్శించారు. ఈ సందరరేగా సిబ్బందికి కమిషనర్ పలు సూచనలు చేశారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లో సిబ్బంది ఉత్సాహంతో పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. చట్టవ్యవస్థల పరిరక్షణలో మరింత అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. మహిళలు, పిల్లల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కొత్తగా ఏర్పడిన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ లో సిబ్బంది ఉత్సాహం తో పనిచేయాలని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో గ్రీన్ ఫార్మా సిటి పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సై సైదులు, ఎస్సై వంశీ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమే ఖాదర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎంబి కృష్ణయాదవ్



**శేరిలింగంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి):** టీజీవో హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఏమే ఖాదర్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎంబి కృష్ణయాదవ్. మాజీ టి ఎన్ జి ఓ ప్రెసిడెంట్ ఈ ప్రేమ్ కుమార్ ఖాదర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## అంధ విద్యార్థులతో ట్రాఫిక్ పోలీసుల నూతన సంవత్సర వేడుకలు





**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 2. (ప్రజా జ్యోతి):** నూతన సంవత్సర వేడుకలను సికింద్రాబాద్ ట్రాఫిక్ పోలీసులు సామాజిక బాధ్యతతో ఘనంగా నిర్వహించారు. దేవ్నార్ అంధుల పాఠశాలలో చదువుతున్న అంధ విద్యార్థుల మధ్య నూతన సంవత్సర వేడుకలను ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శంకర్ రాజు మాట్లాడుతూ, సమాజంలో ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల మధ్య ఇలాంటి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని, ఇది తమ సామాజిక బాధ్యతలో భాగమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**బోయిన్ పల్లి, జనవరి 2 (ప్రజా జ్యోతి):** నూతన సంవత్సరం సందర్భంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బల్వంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బల్వంత్ రెడ్డి ముఖ్యమంత్రికి నూతన సంవత్సరంలో మరింత ప్రజాసేవ చేయాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడి పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

**-పసిపిల్లలకు ఏలాంటి పోషక లోపం రాకుండా చూడాలి**
**-గర్భిణీ మహిళలకు అంగన్వాడి కేంద్రంలోని ఆహారాన్ని అందించాలి**
**- అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాస కార్యక్రమంలో పాల్గొన్న**
**- కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు**



**మహేశ్వరం, జనవరి 02, (ప్రజా జ్యోతి)** అంగన్వాడి పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలనికందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు అన్నారు. కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు అంగన్వాడి స్కూళ్లను సందర్శించారు. అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాస కార్యక్రమంలో సర్పంచ్ సరికొండ పాండు అన్నారు. అంగన్వాడీలో పిల్లల ఆరోగ్యం పట్ల గర్భిణీ మహిళల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని వారికి కావలసిన పోషక ఆహార పదార్థాలను సరియైన సమయంలో అందించి వారి ఆరోగ్యాలను కాపాడవలసిన బాధ్యత మనందరి పైన ఉందని పేర్కొన్నారు. అంగన్వాడి స్కూల్లో చదువుతున్న పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పసిపిల్లలకు ఇలాంటి పోషక లోపం రానివ్వకుండా మంచి పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలియజేశారు. అదేవిధంగా గర్భిణీ మహిళలకు అంగన్వాడి కేంద్రంలోని ఆహారాన్ని అందించాలని అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు చెప్పారు. కందుకూరు గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు గ్రామ ఉపసర్పంచి మమతా వెంకటేష్ గౌడ్, వార్డు మెంబర్లు నిమ్మ రాజశేఖర్ రెడ్డి మోటి రమేష్ కందడి నరసింహం ఎడ్ల శ్రీలక్ష్మి కృష? ఎడ్ల బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్ మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాండ్ల ప్రశాంత్, కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరికొండ చిన్న జగన్ ఉమా కాంత్ రెడ్డి సుదర్శన్ తాళ్ల కార్తీక్ గాదె రవందర్ పాముల శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగీర్ గంధంగూడలో 12.17 ఎకరాల భూమిని కాపాడిన హైడ్రా

**- 1200 కోట్ల విలువైన భూమికి ఫెన్సింగ్ వేసిన హైడ్రా**








**రాజేంద్రనగర్, జనవరి 02 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం గంధంగూడ గ్రామంలో 12.17 ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం హైడ్రా కాపాడింది. సర్వే నంబరు 43 ఉన్న ఈ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసింది. ఇదే సర్వే నంబరులో మొత్తం 26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. ఇందులో ఒక ఎకరాను విద్యుత్ సబ్ స్టేషన్‌కు, మరో 9 ఎకరాలను జీహెచ్ ఎంసీ చెత్తవేయడానికి ప్రభుత్వం గతంలో కేటాయించింది. ఈ కేటాయింపులు ఇలా ఉండగా.. మిగిలిన భూమి క్రమంగా కబ్జా అవుతోందని స్థానికుల నుంచి హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు అందింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో హైడ్రా పరిశీలించింది. ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకున్న తర్వాత కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఫెన్సింగ్ వేసింది. ఇప్పటికే ఒక ఆలయం, మాస్కునిర్మాణం అక్కడ జరిగింది. వాటిని కాపాడుతూనే ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి భవిష్యత్తులో కబ్జాలకు గురి కాకుండా హైడ్రా చర్యలు తీసుకుంది. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేశారు.

## నూతన సర్పంచులకు అవగాహన

**- దిశా నిర్దేశాలపై సూచనలు చేసిన ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి సిఐ నరహరి**



**కేశంపేట జనవరి 2 (ప్రజా జ్యోతి)** కేశంపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ గ్రామ అభివృద్ధి భద్రతల పై సీఐ నరహరి దిశ నిర్దేశాలపై అవగాహన కల్పించారు సీఐ నరహరి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులకు గ్రామాలలో నీ ప్రజలను పార్టీలకు అతీతంగా అందరికీ న్యాయం జరిగేలా చూడాలని అన్నారు అదేవిధంగా శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా వ్యవహరించాలని కోరారు ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ చట్టం గురించి వివరించారు నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల గూర్చి వివరించారు ఎంపీ ఓ కృష? య్య మాట్లాడుతూ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచుల బాధ్యతలు కీలకమైనవని ప్రభుత్వం కేటాయించే నిధులను సక్రమంగా వినియోగించి గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పతంలో ముందుకు నడిపించాలని కోరారు ఈ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు గ్రామ అభివృద్ధి కార్యాచరణ రూపకల్పన సంక్షేమ కార్యక్రమాల అమలు రైతులకు పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శిరీష పశువైద్యాధికారి నివేదిత ఎన్ ఆర్ పి ఎస్ అధికారి పంచాయతీ శాఖ అధికారి నార్సింగ్ రావు ఎనర్జీ ఎస్ అధికారి గ్రామ పంచాయతీ కార్యదర్శులు మండలంలోని ఆయా శాఖల అధికారులు 29 గ్రామపంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు



# బంగారం దుకాణంలో నకిలీ తుపాకితో దోపిడీకి యత్నం..

## - కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన..







**కా|ప్రా / కీసర, జనవరి 2 (ప్రజాజ్యోతి)** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం పట్టణం బాలాజీ జ్యువెలరీ షాపులో శుక్రవారం సాయంత్రం బొమ్మ తుపాకితో గుర్తుతెలియని వ్యక్తి బెదిరింపులకు పాల్పడినట్లు బంగారు దుకాణం యజమాని సందీప్ తెలిపారు. వివరాల్లోకి వెళితే నాగారం పట్టణంలోని సత్యనారాయణ కాలనీలో కొన్ని సంవత్సరాల నుంచి బంగారు దుకాణం కొనసాగిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి ఒక డమ్మీ తుపాకీ చూపుతూ యజమాని సందీప్ ను బెదిరించి నగలు, డబ్బులు ఇవ్వాలని, లేదంటే ఫైర్ చేస్తానని బెదిరించినట్లు దుకాణ యజమాని తెలిపారు. షాప్ యజమాని అప్రమత్తం అవడంతో గుర్తు తెలియని వ్యక్తి అక్కడే తన వెంట తెచ్చుకున్న డమ్మీ తుపాకిని వదిలి పరారైనట్లు తెలిపారు. దుకాణ దారు ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆంజనేయులు వెల్లడించారు.

# మిడ్ డే మిల్స్ ను పరిశీలించిన సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్





**కులకచర్ల, జనవరి 02 ప్రజా జ్యోతి** కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో గల ప్రాథమిక పాఠశాల ను సందర్శించి మిడ్ డే మీల్స్ ను గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్, పంచాయతీ కార్యదర్శి బోయిని శారద పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, చదువుకునే విద్యార్థులే రేపటి భావితరానికి మార్గదర్శకులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆస్మా, అనంత విద్య సాగర్, ఉప్ప సర్పంచ్ లావుద్య బుజ్జి తండావాసులు దశరథ్ నాయక్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**దోమ జనవరి 02 ( ప్రజా జ్యోతి )** : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామస్తురాలైన తిరుమలి చంద్రమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఇటీవల శిథిలావస్థ ఇంటిలో ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన చెంద్రమ్మ కు ఇందిరమ్మ ఇళ్లు ను మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ సహకారంతో మంజూరు చేయడం జరిగింది, గృహ నిర్మాణం జరుగుతున్న తరుణంలో ఇలా అనారోగ్యంతో చెంద్రమ్మ మృతి చెందడంతో తన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముదిరాజ్ సంఘం తరపున మృతిరాలి కుటుంబానికి 13,500 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా మోత్కూర్ గ్రామంలో గతకొంతకాలంగా నిరుపేద కుటుంబాలకు అత్యవసర పరిస్థితుల్లో మూలింటి చాకలి శ్రీనివాస్ తనవంతు సహాయంగా ఆర్థిక సహాయం చేస్తున్నాడు. ఈరోజు కూడా మృతురాలి కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు కె.రాఘవేంధర్, జీడి లింగయ్య, ఎడ్ల చెన్నయ్య, బోయిని కిరణ్, శివ కుమార్, హనుమంతు మరియు చాకలి శ్రీనివాస్, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిపక్షాల గొంతు నొక్కడం రాజ్యాంగ రాజ్యాంగ విరుద్ధం

## - స్పీకర్ వ్యవహారశైలిపై డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్ర విమర్శలు



**వికారాబాద్ ప్రతినిధి జనవరి 02(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నిర్వహణ తీరు తీవ్ర గందరగోళంగా మారిందని, స్పీకర్ సభను నడిపిస్తున్న విధానం ప్రజాస్వామ్య సూర్తికి విరుద్ధంగా ఉందని డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి విమర్శిస్తే ప్రతిపక్షాలకు మైకు ఇవ్వబోమని స్పీకర్ వ్యాఖ్యానించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అసెంబ్లీకి వచ్చేది ముఖ్యమంత్రిని పొగడటానికి కాదని, ప్రజల సమస్యలపై పోరాడేందుకేనని స్పీకర్ గుర్తించాలన్నారు. ప్రధాన ప్రతిపక్ష గొంతు నొక్కడం అంటే ప్రజల గొంతు నొక్కినట్లేనని ఆయన స్పష్టం చేశారు. మూసి నది దుర్వాసన కంటే ముఖ్యమంత్రి మాటలే ఎక్కువగా ఉన్నాయంటూ డాక్టర్ మెతుకు ఆనంద్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసి ప్రక్షాళనకు ముందుగా ముఖ్యమంత్రి నోటిని శుభ్రం చేయాలని విమర్శించారు. స్పీకర్ ఇప్పటికైనా అసెంబ్లీ నిబంధనలు చదివి, ప్రతిపక్షాలకు ఉన్న హక్కులను కాలరాయకుండా వ్యవహరించాలని సూచించారు. స్పీకర్ పదవి నిర్వహించాలంటే అధికారపక్షం, ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా పక్షపాత ధోరణితో కొనసాగితే స్పీకర్ పదవికి రాజీనామా చేయాలని డాక్టర్ మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు.

# నూతన సర్పంచిగా ఎన్నికై ఎస్ఐని కలిసిన కోత్లాపూర్ సర్పంచ్ రాగిని శ్రీనివాస్



**బషీరాబాద్ జనవరి 2 (ప్రజా జ్యోతి)** బషీరాబాద్ మండల కొత్లాపూర్ గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాగిని శ్రీనివాస్ వార్డ్ మెంబర్స్ తోటి నాయకులు ఎస్ఐ నుమాన్ అలీని స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగాఎస్ఐ మాట్లాడుతూ చిన్నతనంలో సర్పంచ్ గా గెలిచిగ్రామంలో మంచి పేరు తెచ్చుకోవాలని అంతేకాకుండా గ్రామంలో ఎలాంటి కులమత బేధాలు లేకుండా అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఉండాలని ఎలాంటి గొడవలకు పాల్పడవద్దని అన్నారు. గ్రామ అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణకు పరస్పర సహకారంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు. మా సేవలు మీకు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బుడ్డా నాయక్, శంకర్ నాయక్, కురువ నవాజీ, కురువ వెంకటప్ప, రాజు చౌహాన్, రతన్, రాజు, రామప్ప తదితరులు పాల్గొన్నారు.



## చౌడాపూర్ మండల అధికారులకు సన్మానించిన విఠలాపూర్ సర్పంచ్ పండుగ చెన్నయ్య





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 02 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో స్థానిక ఎన్నికలలో స్పెషల్ ఆఫీసర్గా బాధ్యతలు వహించిన అధికారులకు తాసిల్దార్ కార్యాలయం ఎమ్మార్వో వేంకటేశ్వర్లు,డిప్యూ తహసిల్దార్,షాఫలి,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సోమలి ంగం,సూ పర్ ఇండెంట్ రమేష్,అధికారులకు విఠలాపూర్ సర్పంచ్ ఉప సర్పంచ్ సున్నాల యాదమ్మ బుచ్చయ్య,వార్డ్ మేంబర్లు తదితరులు కలిసి కలిసి సన్మానిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పర్మిళ మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్,వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,వార్డ్ మెంబర్లు కష్ణయ్య,షరీఫ్,నరసింహులు,స ురేష్,ఖాజా పాషా,చిన్న,బాల్రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్య పరిష్కరించిన సర్పంచ్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 02** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని బోర్ర హేమ్యా నాయక్ తండ కల్యనాయక్ తాండ ప్రజలకు నీటి సమస్య ని పరిష్కరించిన స్థానిక సర్పంచ్ యల్ శ్రీను నాయక్,శుక్రవారం రోజున తాండ లోని నీటి సమస్య దృష్టిలో పెట్టుకుని తాగునీటి సదుపాయం కల్పించేందుకు స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో సింగిల్ పేస్ మోటర్ ని అందుబాటులోకి తెచ్చి తాండ వాసులకు నీటి సమస్యలను తీర్చారు. ఈ సందరరేగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యల్ శ్రీను నాయక్ మాట్లాడుతూ తాండ అభివృద్ధి,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాను. అందరితో కలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాను. ఊరిలో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తాను అని మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు శివరాం నాయక్ సెక్రటరీ తాండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టిలో చేరిన మైలారం ప్రవీణ్.

### - గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్



**ధారూర్ జనవరి 02(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు ప్రవీణ్ కు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన వికారాబాద్ జిల్లా పార్టి అధ్యక్షులు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. ఈ కార్యక్రమంలో ధారూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్. మైలారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసిన కరన్ కోట్ ఎస్సై

### -స్వామివారిని దర్శించుకున్న డీఎస్పీ, సీఐ

### -అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదాన ప్రసాదం





**తాండూరు జనవరి 2 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం చంద్రవంచ గ్రామ సమీపంలోని శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో కరన్ కోట్ ఎస్సై రాథోడ్ వినోద్ పాల్గొని ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్య, రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదాన ప్రసాదం(సద్ది) కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరి పైన ఉండాలని ఆకాంక్షించారు. 2026 ఈ కొత్త ఏడాదిలో సాగే అయ్యప్ప స్వాముల యాత్ర సుఖాంతంగా సాగాలని స్వామివారి కృప అందరి పైన ఉండాలన్నారు. అనంతరం డిఎస్పి, సీఐ, ఎస్ఐ లను సన్మానించిన అయ్యప్ప స్వాములు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కరన్ కోట్ యువ నాయకుడు బోయ అశోక్ కుమార్,పలువురు అయ్యప్ప స్వామి భక్తులు, పోలీసు సిబ్బంది, జర్నలిస్టులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చౌడాపూర్ మండల కేంద్రంలో దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరణ



**చౌడపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 02 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని తెలుగు దినపత్రికల్లో గొప్ప చరిత్ర కలిగిన పత్రిక ఆంధ్రప్రభ అని చౌడాపూర్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు,విద్యాధికారి రాంచందర్ అన్నారు. ప్రజల పక్షాన నిలుస్తూ,దశాబ్దాలుగా నిష్పక్షపాత వార్తలను అందిస్తున్న ఆంధ్రప్రభ దినపత్రిక సామాజిక బాధ్యతలో ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఆంధ్రప్రభ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను వారు ఆవిష్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ..88 ఏళ్ల సుదీర ్ఘ చరిత్ర కలిగిన ఆంధ్రప్రభ పత్రిక,విలువలతో కూడిన జర్నలిజానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆంధ్రప్రభ పత్రిక కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా ఆకర్షణీయమైన రీతిలో,ప్రజలకు ఉపయోగపడే సమాచారంతో 2026 క్యాలెండర్ను రూపొందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సింరిన్ షపాలి. చౌడాపూర్ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,చౌడాపూర్ సర్పంచ్ పరిగి నవీన్,వీరపూర్ పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్,సూపరడెంట్ రమేష్,స్థానిక పాత్రికేయులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ వెంకట్ మోత్కూర్,పాలేపల్లి పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ





**దోమ జనవరి 02 ( ప్రజా జ్యోతి )** : దోమ మండల విద్యాశాఖాధికారి వెంకట్ పాలేపల్లి, చెంచుగూడ,మోత్కూరు ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్శనలో విద్యార్థుల రీడింగ్,రైటింగ్ నైపుణ్యాల ను,పాఠ్యపుస్తకాలు, వర్క్బుక్లు మరియు నోట్బుక్లను పరిశీలించారు. అంతేకాక ుండా మిడ్ డే మీల్ కార్యక్రమాన్ని కూడా పరిశీలించి,సంబంధిత సిబ్బందితో చర్చించడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో జరుగుతున్న బోధనా ప్రక్రియలు, విద్యార్థుల ప్రగతిని సమీక్షించి అవసరమైన సూచనలు మరియు సలహాలు ఇచ్చారు. ప్రత్యేకించి 3వ తరగతిలో ఉన్న విద్యార్థులపై మరింత శ్రద్ధ పెట్టి వారి అభ్యసన నైపుణ్యాలను మెరుగుపరచాలని,ఎఫ్ ఎల్ ఎస్ కి అనుగుణంగా వారిని సిద్ధం చేయాలని పాఠశాల ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ తనిఖీ ద్వారా ప్రాథమిక విద్యా నాణ్యతను మరియు మిడ్ డే మీల్ కార్యక్రమాన్ని మరింత పెంపొ ందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ హెచ్ ఎం పాండు,పాలేపల్లి హెచ్ ఎం రామచంద్ర రెడ్డి,చెంచుగూడ హెచ్ ఎం మహేందర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకుడు బోవోల్ల విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

**- సందడి చేసిన కాంగ్రెస్ జెండా**

**- పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు**



**మోమిన్ పేట్ జనవరి 2 ప్రజా జ్యోతి** మోమిన్ పేట్ మండల పరిధిలోని వెల్చాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బోవోల్ల విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై సంబరాలను అంగరంగ వైభవంగా జరిపారు. ఈ సందరరేగా కేక్ కట్ చేసి విజయ్ కుమార్కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో ముందుండే యువ నాయకుడిగా గుర్తింపు పొందిన బోవోల్ల విజయ్ కుమార్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందరరేగా మాట్లాడిన బోవోల్ల విజయ్ కుమార్, తనపై నమ్మకం ఉంచి ఎల్లప్పుడూ అండగా నిలిచిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామగ్రామాన విస్తరించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఉత్సాహ భరిత నినాదాలు, అభినందనల మధ్య ఈ పుట్టినరోజు వేడుకలు విజయవంతంగా ముగిశాయి.